ప్రజాశక్తి

సోమవారం 15 సెప్టెంబరు 2025 | 8 పేజీలు | శ్రీకాకుళం

భారతరత్న అవార్డు గ్రహీత సర్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతి సందర్భంగా ఆ మహానీయున్ని స్మరించుకుంటూ... అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, భావి భారత ఇంజినీర్లకు

ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు

HARSHA CONSTRUCTION CONSULTANTS

Plans, Estimations, Contracts, Supervisions, Making of Banks Valuations & Elevations

Office: Chinna Baratam Street, Near Kalaniketan, Srikakulam, 09866284067, 63099 74067, (Off) 95735 54503
gudlasrinivasarao79@gmail.com,
harshaconstructions2009@gmail.com

G.Srinivasa Rao (B. Tech)
Vuda Licenced Engineer
Srikakulam Municipal Corporation

ప్రజారోగ్యానికి భద్రత కరువు

- 'ఆశా'లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- ఒప్పంద జిఒలను అమలు చేయాలి
- ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి
- ఘనంగా యూనియన్ జిల్లా 6వ మహాసభ

మహాసభలో మాట్లాడుతున్న ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

వైద్యారోగ్య రంగానికి ప్రభుత్వాలు నిధుల కేటాయింపు నానాటికీ తగ్గిస్తున్నాయని, ఫలితంగా ప్రజారోగ్యానికి భద్రత కరువవుతోందని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా 6వ మహాసభలను నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మహాసభల ప్రారంభానికి ముందు సిఐటియు జెండాను సీనియర్ ఆశా కార్యకర్త జి.పార్వతి ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అమరావతి నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా అధ్యక్షులు డి.ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ఆరోగ్య రంగానికి జిడిపిలో 6 శాతం, కేంద్ర బడ్జెట్‌లో పది శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వైద్యారోగ్య సేవల్లో (మిగతా... 2లో)

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

ఇంజనీరింగ్ పితామహుడు
సర్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా
ఇంజనీర్ మిత్రులకు,శ్రేయోభిలాషులకు
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

శ్రీ మాత కనస్ట్రక్షన్స్

మా ప్రత్యేకత:
కాంట్రాక్ట్ పద్ధతిపై భవన నిర్మాణం

Er. ఆచంటి రాము
కన్సల్టింగ్ ఇంజనీర్,
చంపాగల్లి వీధి, శ్రీకాకుళం,
ఫోన్: 9440195035

మాట్లాడుతున్న ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్

ఉద్యోగుల సమస్యలపై ఉద్యమం

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై భవిష్యత్‌లో ఉద్యమం చేపట్టనున్నట్లు ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి రమణ అన్నారు. నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఎన్‌జిఒ, ఉద్యోగులు, జెఎసి సభ్యులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై అన్ని సంఘాలను కలుపుకొని ముందుకు సాగుతామన్నారు. (మిగతా... 2లో)

మెరుగైన విద్యా ప్రమాణాలే లక్ష్యం

- గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య
- ఉద్యోగ, ఉపాధి కోర్సులకు ప్రాధాన్యం
- పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అడ్డయ్య

2

ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు

ఇంజనీరింగ్ పితామహులు
కీ॥శే॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి
జయంతి సందర్భంగా అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, భావిభారత ఇంజినీర్స్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ...

కె. రమేష్ కుమార్
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
పంచాయితీ రాజ్,
సోంపేట మండలం.

ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు

ఇంజనీరింగ్ పితామహులు
కీ॥శే॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి
జయంతి సందర్భంగా అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, భావిభారత ఇంజినీర్స్‌కు శుభాకాంక్షలు

శ్రీ షిర్డిసాయి
కన్‌స్ట్రక్షన్స్ & కన్సల్టింగ్ ఇంజినీర్
అయ్యప్ప నగర్, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా.

వాస్తు ప్రకారం ప్లానులు, ఎస్టిమేషన్లు వేయబడును.

ప్లాట్లు అమ్మబడును

కె.గణేష్
శ్రీ షిర్డిసాయి కనస్ట్రక్షన్ & కన్సల్టింగ్ ఇంజనీర్, టెక్కలి

నవ భారత నిర్మాత 'మోక్షగుండం'

5

ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు

ఇంజనీరింగ్ పితామహులు
కీ॥శే॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి
జయంతి సందర్భంగా అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, భావిభారత ఇంజినీర్లుకు శుభాకాంక్షలు

Constructions & Consultants
HARIKA Constructions & Consultants
★BUILDER ★CONSULTANTS ★CONTRACTOR ★VALUER (BANKS & IT) ★CHARTERED ENGINEER ★LTP

Er. K.N.S.V.Prasad
(హారికా ప్రసాద్) గారు
హారిక కనస్ట్రక్షన్స్ & కన్సల్టెంట్స్ అధినేత

Gandhinagar, Sanaveedhi, SRIKAKULAM, Cell: 9440195754
mail: harikaconstructions2000@gmail.com.

స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్

పేద విద్యార్థుల భవిష్యత్ లక్ష్యం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఉన్నత లక్ష్యంతో ప్రారంభించిన ఎర్రన్న విద్యా సంకల్పం సత్ఫలితాలు ఇస్తుండడం ఆనందంగా ఉందని కేంద్ర పౌరవిమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియం సమీపంలోని ప్రజాసదన్‌లో ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులతో ఆదివారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా విడుదలైన డిఎస్‌సి ఫలితాల్లో 130 మంది ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. తన ఆధ్వర్యంలో నడుస్తున్న భవాని ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమాన్ని 2023లో ప్రారంభించామని తెలిపారు. ప్రజా ప్రయోజన కార్యక్రమాలతో వరుసగా గెలుస్తూ వస్తున్నానని చెప్పారు. జిల్లాకు ఇంకా ఏదో చేయాలన్న వెలితి ఉండేదని, ఎర్రన్న విద్యా సంకల్పం ద్వారా ఆ సంతృప్తి లభించిందన్నారు. గ్రామీణ విద్యార్థులకు యుపిఎస్‌సి, ఎపిపిఎస్‌సి ఇతర ఉద్యోలకు శిక్షణ ఇవ్వడం, మెరుగైన స్టడీ మెటీరియల్ అందజేయటం లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు వివరించారు. విద్యార్థులు పట్టు విడవకుండా శ్రమించి చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యే గొండు శంకర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు దాసునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 కాల్ చేయొచ్చని తెలిపారు. అర్జీదారులు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి రణభేరి జాతా

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

పాఠశాల విద్యారంగ సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలపై సోమవారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు నిర్వహించనున్న రణభేరి జాతాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో రణభేరి జాతా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతా సోమవారం ఉదయం 8.45 గంటలకు పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ప్రారంభమవుతుందని, సాయంత్రం 7 గంటలకు శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ కార్యాలయం వద్ద తొలి రోజు ముగుస్తుందన్నారు. ఈనెల 19 వరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో జాతా సాగనుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు ఒక్కటీ పరిష్కారం కాలేదని విమర్శించారు. ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత జటిలంగా మారుతున్నాయన్నారు. ఉద్యోగోన్నతులపై బదిలీలు పూర్తయి మూడు నెలలు కావస్తున్న ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లో కొనసాగుతున్నారని చెప్పారు. మూడు నెలలుగా ఎంటిఎస్ ఉపాధ్యాయులకు జీతాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం మారినా ప్రపంచ బ్యాంకు సాల్ట్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం వల్ల ప్రభుత్వ విద్య మరింత బలహీన పడుతోందని తెలిపారు. మూడో వంతు ప్రైమరీ పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి పోయాయన్నారు. సగం పైన హైస్కూల్స్ సింగిల్ సబ్జెక్టు టీచర్లుగా తయారయ్యాయని తెలిపారు. హైస్కూల్‌లో పనిచేయాల్సిన స్కూల్ అసిస్టెంట్స్ సర్ప్లు పేరుతో క్లస్టర్ టీచర్లుగా ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్‌గా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నాణ్యమైన విద్యనందిస్తామని చెప్తూనే ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు పరిమితం చేస్తోందని విమర్శించారు. ఉపాధ్యాయులపై యాప్‌ల పని భారం, పి-4, విద్యాశక్తి కార్యక్రమాలు, పరీక్ష మూల్యాంకనం, ఆన్‌లైన్ అప్‌లోడ్, గ్రీన్ పాస్‌పోర్టు తదితర బోధనేతర పనులతో ఉపాధ్యాయులపై పనిభారం విపరీతంగా మోపుతున్నారని చెప్పారు. ఇది విద్యా బోధనకు ఆటంకంగా ఉందన్నారు. పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలని, డిఎ విడుదల చేయాలని, ఐఆర్ వెంటనే ప్రకటించాలని,57 మెమో ప్రాప్తికి 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సూర్య ప్రకాశరావు, నగర్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.సీతారాం, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

మెరుగైన విద్యా ప్రమాణాలే లక్ష్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

విద్యార్థులకు మెరుగైన ప్రమాణాలతో కూడిన విద్యనందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య తెలిపారు. భవిష్యత్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సుల ప్రారంభంపై దృష్టిసారిస్తున్నట్లు చెప్పారు. 'ప్రజాశక్తి' ముఖాముఖిలో పలు అంశాలను వెల్లడించారు.

బిఆర్ఎయు రిజిస్ట్రార్ అడ్డయ్య

? విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య అమలు ఎలా ఉంది?

ప్రస్తుతం పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రవేశాలకు సంబంధించి ప్రక్రియ కొనసాగుతుంది. ఉన్నత విద్యా మండలి రాష్ట్రంలో 14 విద్యాలయాలు యూనిట్‌గా ప్రవేశాలు కల్పిస్తుంది. ప్రవేశాలు పూర్తయిన వెంటనే క్లాస్ వర్క్ ప్రారంభిస్తాం. అకడమిక్ కేలండరు మేరకు కరిక్యులం ఉంటుంది. సెమిస్టర్ వారీగా పరీక్షల నిర్వహణ ఉంటుంది. పక్కాగా క్లాస్ వర్కు నిర్వహించి సిలబస్ పూర్తి చేస్తాం.

? కొన్నేళ్లుగా పిజి, ఇంజినీరింగ్‌లో ప్రవేశాలు తగ్గుతున్నాయి? మెరుగుపడే అవకాశం లేదా?

అంతర్జాతీయ ఉద్యోగ, ఉపాధి డిమాండ్ బట్టి విద్యలో మార్పులు వస్తున్నాయి. జాతీయస్థాయిలో అన్ని విశ్వవిద్యాలయాల్లో సైతం ఈ సమస్య ఉంది. కోర్సుల్లో సిలబస్ మార్పు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దష్టిలో పెట్టుకొని నిర్వహణ వంటి మార్పులు చేస్తే ప్రవేశాలకు అవకాశం ఉంటుంది. ఉపాధి లక్ష్యంగా సిలబస్‌లో మార్పులు అవసరం.

? యూనివర్శిటీలో 15 ఏళ్లుగా అధ్యాపకుల నియామకాలు లేవు? రెగ్యులర్ నియామకాలు చేపట్టే అవకాశం ఉందా?

రాష్ట్రం యూనిట్‌గా విశ్వవిద్యాలయాలకు నియామక ప్రక్రియకు ఉత్తర్వులు ఇవ్వాలి. విశ్వవిద్యాలయానికి అవసరమైన పోస్టులు, కోర్సులు వంటి అంశాలను విద్యాశాఖ దృష్టిలో పెట్టాం. అనుమతి మేరకు నియామకాలు ఉంటాయి. వర్శిటీ యూనిట్‌గా రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తారా?, అన్ని విశ్వ విద్యాలయాలను దృష్టిలో పెట్టుకుని నియమిస్తారా అన్న అంశం ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుంది.

? జిల్లాలో డిగ్రీ కళాశాలల్లో విద్య బలోపేతానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా పరీక్షలు నిర్వహించడం, ఫలితాలు విడుదల చేయడం జరుగుతుంది. మౌలిక వసతుల పరిశీలన, అర్హులైన అధ్యాపకుల స్టాప్ రేటిఫికేషన్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రైవేట్ కళాశాలలో అర్హులైన అధ్యాపకులను యాజమాన్యాలు నియమించేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో విశ్వవిద్యాలయంలో 25 వరకు పిజి కోర్సు నిర్వహిస్తున్నాం. మరో 16 కళాశాలలో పిజి కోర్సులు నిర్వహిస్తున్నారు. 15 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 88 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో వర్శిటీకి అనుబంధంగా ఉన్నాయి.

? ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలు ఎందుకు తగ్గాయి?

విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఐదు ఇంజినీరింగ్ బ్రాంచ్‌లు ఉన్నాయి. సిఎస్‌సి, ఇసిఇ బ్రాంచ్‌లో ప్రవేశాలు మెరుగ్గా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలల్లో మెకానికల్, సివిల్, ట్రిపుల్‌ఇ బ్రాంచ్‌ల్లో ప్రవేశాలు తగ్గాయి. ఇంజినీరింగ్‌కు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణను జోడించి బలోపేతం చేస్తాం. భవిష్యత్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగితే ప్రవేశాలు మెరుగుపడతాయి.

? మౌలిక వసతుల సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

అకడమిక్ బ్లాక్, మహిళా వసతిగృహం నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. పరిపాలనా భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి కేటాయించిన వందెకరాలకు సరిహద్దులు నిర్ణయించి ప్రహరీ నిర్మాణంపై దృష్టి పెడతాను. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాం. అంచెలంచెలుగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.

ప్రజారోగ్యానికి భద్రత కరువు

కీలకంగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడేళ్ల కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆశాలకు రూ.వెయ్యి మాత్రమే వేతనం పెంచిందని, గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పెంచలేదని తెలిపారు. పేదలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించి వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ స్కీమ్ ఏర్పడి 20 ఏళ్లు పూర్తయినా ఆశాలకు కనీస వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో చాలా మంది ఆశావర్కర్లు మృతి చెందినా, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం లేదన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు రూ.పది లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా మార్పు చేయాలని, ఒప్పంద జిఒలు విడుదల చేయాలన్నారు. ఆశాలకు రికార్డులు అవసరం లేదని, మొబైల్ యాప్‌లో పనిచేయాలని రాష్ట్ర అధికారులు ఆదేశాలు ఇస్తే, జిల్లాలో రికార్డు, ఆన్‌లైన్ పనులు చేయిస్తూ పనిభారం పెంచుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వేతనాలు పెంచకపోతే భవిష్యత్‌లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహాసభలకు సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు తదితరులు సౌహార్ద సందేశం అందజేశారు.

'ఆశా' నూతన కార్యవర్గం ఎన్నిక

ధనలక్ష్మి

మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.నాగమణి, అధ్యక్షులుగా డి.ధనలక్ష్మి, ఉపాధ్యక్షులుగా డి.దమయంతి, పి.జయలక్ష్మి, జి.పార్వతి, ప్రధాన కార్యదర్శిగా జి.అమరావతి, సహాయ కార్యదర్శులుగా పి.ప్రేమలత, స్వర్ణలతా పట్నాయక్, ఎం.లావణ్య, కోశాధికారి వై.సుజాతతో పాటు 35 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

అమరావతి

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగుల సమస్యలపై ఉద్యమం

ప్రభుత్వాలు మారినా, పాలనలో కీలకమైన ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యమం ఒక్కటే పరిష్కార మార్గమని స్పష్టం చేశారు. 25 నెలలుగా రెండు ప్రభుత్వాలు మారినా 12వ వేతన సంఘాన్ని నియమించలేదని తెలిపారు. 11 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులర్ చేసేందుకు అర్హత ఉండగా, గత ప్రభుత్వం మూడు వేల మందిని మాత్రమే చేసిందని, అర్హులందరినీ చేయాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్, తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. నాలుగు డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని, హెచ్‌ఆర్‌ఎ పెంపు లేదని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.30 వేల కోట్ల బకాయిల చెల్లింపు చేయాల్సి ఉందని, కాలయాపన చేస్తూ ఉద్యోగుల ప్రయోజనాలను ప్రభుత్వం వాయిదా వేస్తోందని విమర్శించారు.

సచివాలయ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, ఉద్యోగోన్నతులు వంటి వాటిపై కచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దేశంలో ఆ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్ అధ్యయనం చేసి న్యాయం చేయాలన్నారు. పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 62 ఏళ్ల రిటైర్మెంట్ వయసు పెంచాలన్నారు. పాత పింఛన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు టిడిపి కూటమి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. తాలూకా, జిల్లా స్థాయిలో ఎన్‌జిఒ అసోసియేషన్ నూతన కార్యవర్గాలను నియమించాలని, 25 శాతం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు, జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, జిల్లా కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు కె.జయరావు, బడగల పూర్ణచంద్రరావు, గోవింద్ పట్నాయక్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి రేవతి, ప్రోగ్రాం జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవింద్ అన్నారు. ప్రతి ఆదివారం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఈ వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రమంలో భాగంగా ఆదివారం యూత్‌క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సేవా సంస్థ ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతిగృహంలో సుమారు 60 మంది కౌమార బాలికలకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు అందించారు. ఈ శిబిరం ద్వారా బాలికలకు మందుల పంపిణీ, శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ చేశారు. అలాగే సాధారణ గైనకాలజీ సమస్యలు, మానసిక పరిశుభ్రత, క్రీడలు వ్యాయామం, యోగా చేయడం వలన ప్రయోజనం మంచి స్పర్శ, చెడు స్పర్శ తదితర ఆరోగ్య సూచనలు, సలహాలు వైద్య అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ హరిత, డాక్టర్ ప్రమీల, బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి ప్రవీణ, యూత్‌క్లబ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ కమ్యూనిటీ ఆర్గనైజర్ ఇజ్జాడ రాధ పాల్గొన్నారు.

పోరాట ఫలితంగానే జిఓ

మాట్లాడుతున్న అమ్మన్నాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

అంగన్వాడీల పోరాట ఫలితంగానే మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మారుస్తూ ప్రభుత్వం జిఓ ఇచ్చిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ అమ్మన్నాయుడు అన్నారు. మినీ అంగన్వాడీల అభినందన సభ శ్రీకాకుళం సిఐటియు కార్యాలయంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ 42 రోజులు అంగన్వాడీ చారిత్రాత్మక సమ్మెతో పాటు వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీతో పాటు మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని అనేక పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (ఐసిడిఎస్) పరిరక్షణకు అంగన్‌వాడీలు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఐసిడిఎస్ ద్వారా పేద గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ఎంతో మేలు జరిగిందని అనేక నివేదికలు స్పష్టం చేశాయన్నారు. ఇప్పటికైనా ఈ పథకం ప్రభుత్వాలు బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటం తప్ప మరోమార్గం లేదన్నారు. ఎవరి దయాదాక్షిణ్యాలతో హక్కులు రావని, పోరాటాలతోనే సాధించుకోలగమన్నారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.సుధ, కె.కళ్యాణి మాట్లాడుతూ రానున్న కాలంలో యూనియన్‌ను మరింత బలోపేతం చేసుకొని హక్కుల కోసం పోరాడాలన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, యాప్‌ల పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సభలో యూనియన్ నాయకులు హైమవతి, శాంతామణి, కె.వి.హేమలత, కె.సుజాత, జె.కాంచన, భూలక్ష్మి, చంద్రమౌళి, మాధవి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాలిపోయిన దుకాణం వద్ద రోదిస్తున్న బాధితుడు రమేష్

కిరాణా షాపు దగ్ధం

ప్రజాశక్తి- జి.సిగడాం

మండలం వెలగాడ గ్రామంలో శనివారం అర్ధరాత్రి చింతాడ రమేష్‌కు చెందిన కిరాణా దుకాణం అగ్నికి ఆహుతైంది. అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరగడంతో ఎవరూ మంటలను అదుపు చేయలేకపోయారు. చుట్టూ పక్కల వారు చూసి మంటలు అదుపు చేసే సమయానికి దుకాణం మొత్తం కాలిపోయింది. సుమారు రూ.3 లక్షలు విలువ చేసే కిరాణా సరుకులు కాలి బూడిదయ్యాయి. అలాగే రూ.పదివేలు నగదు కాలిపోయిందని రమేష్ తెలిపారు. దుకాణం ఎలా కాలిపోయిందోనన్న విషయం ఇంకా తెలియలేదు. రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మధుసూదనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గురువుల మార్గదర్శనంతోనే గుర్తింపు

ప్రజాశక్తి- లావేరు

అలనాటి గురువుల సూచనలు, మార్గదర్శనంతోనే తాము సమాజంలో ఉన్నతంగా ఉంటూ గుర్తింపు వచ్చిందని లావేరు జెడ్‌పి పాఠశాల 1990 - 91 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థి, లావేరు మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి సురేష్ అన్నారు. ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కుటుంబాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాటి ప్రధానోపాధ్యయులు కుప్పిలి ఆనందసాగర్ పట్నాయక్‌ను సహచర ఉపాధ్యాయులును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గురువులు చెప్పిన విధంగా క్రమశిక్షణతో నడుచుకుంటూ ఈరోజు వివిధ రంగాల్లో రాణిస్తున్నామని, ఉద్యోగులగా, రాజకీయాల్లో ప్రజాసేవ చేస్తున్నామన్నారు. దీనికి అలనాటి గురువులు చలువేనన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురు మార్గంలో క్రమశిక్షణతో మెలిగే వారు జీవితంలో ఎటువంటి ఆటుపోట్లు ఎదురు రావన్నారు. ఈ సందర్భంగా అలనాటి అనుభావాలను పంచుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోని సరదాగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, సత్యవతి, రెడ్డి లక్ష్మణరావు, మూర్తి, రాజు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

మృతదేహం ఆచూకీ గుర్తింపు

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని బొంతుపేట సమీపంలోని స్మశానం దగ్గరలో శనివారం గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం ఉన్నట్లు గ్రామస్తులు పోలీసులకు తెలియజేయడంతో పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టుగా తెలుపుతూ పత్రికలకు సమాచారం ఇవ్వడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి అని పత్రికల్లో ఆదివారం వార్త రావడంతో మృతుని కుటుంబీకులు ఎచ్చెర్ల మండలం పూడివలస గ్రామానికి చెందిన కుప్పిశెట్టి కనకయ్య (79)గా గుర్తించారు. ఈయనకి భార్య మహాలక్ష్మి, కుమారుడు రామస్వామి ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో లావేరు ఎస్ఐ జి.లక్ష్మణరావు శవపంచనామా చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న తేజబాబు

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

రణస్థలం రూరల్: మండలంలోని మహంతిపాలెం పంచాయతీ కెల్లాపేటలో బోన్ కేన్సర్‌తో బాధ పడుతున్న గంట్యాడ నీలవేణికి సిఎం సహాయనిధి కింద మంజూరైన రూ.2,27,000 విలువైన చెక్కును ఎచ్చెర్ల ఎమ్మెల్యే తనయుడు నడుకుదిటి తేజబాబు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంలో కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలుపుతూ, సిఎం సహాయనిధి సహకారంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నడుపూరి శ్రీను, ముల్లు కృష్ణ, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు, కలిశెట్టి రామారావు, సత్తిబాబు పాల్గొన్నారు.

డ్రోన్‌తో ద్రావణాల పిచికారీ

రణస్థలం: మండలంలోని పైడిపేటలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా డిపిఎం పూజారి సత్యన్నారాయణ ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది 18 మంది రైతులకు చెందిన 15 ఎకరాల వరి పంటపై డ్రోన్‌ను ఉపయోగించి జీవామృతం, జిల్లేడు ద్రావణాలను ఆదివారం పిచికారి చేయించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ కంబపు కృష్ణ మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం అన్ని పనులు కూలీలపై ఆధారపడి చేయడం వలన అధిక ఖర్చుతో పాటు ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తుందని, పంటల్లో టెక్నాలజీ ఉపయోగించి సాగు చేసుకున్నట్టయితే రైతులకు ఖర్చుతో పాటు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో పిషిణి జగన్నాథం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, యూనిట్ ఇన్‌ఛార్జి కె. రాంబాబు, గంట్యాడ రాంబాబు, సత్యనారాయణ, కలివరపు శివశంకర్, సంతోషి, రైతులు పాల్గొన్నారు.

నిరుపయోగం... విత్తన అభివృద్ధి క్షేత్రం

- నెరవేరని లక్ష్యం
- ఆందోళనలో రైతాంగం

అన్నదాతకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు అందజేసి రైతులకు అన్నివిధాలుగా ఆదుకు నేందుకు ఏర్పాటు చేసిన వ్యవసాయ విత్తనాభివృద్ధి క్షేత్రం నిరుపయోగంగా మారింది. దీంతో రైతులకు నిరాశ మిగిలింది.

ప్రజాశక్తి- బూర్జ

ఏ ఏడాది కూడా నాణ్యమైన విత్తనాలు దొరక్క రైతులు పంటలు నష్టపోతున్నారని అన్నదాతలకు ఆదుకునేందుకు నాణ్యమైన విత్తనాలను అందజేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందులో భాగంగా 1976లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండల పరిధిలోని పెద్దపేటలో వ్యవసాయ విత్తనాభివృద్ధి క్షేత్రానికి 110 ఎకరాల భూమిని కేటాయించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల రైతులకు అవసరమైన మేలు రకం విత్తనాలను అందజేసే సదుద్దేశంతో విత్తన అభివృద్ధి క్షేత్రాన్ని ప్రారంభించింది. అప్పటినుంచి ఆయా జిల్లాలకు అవసరమైన విత్తనాలను అందజేస్తుంది. ముఖ్యంగా వ్యవసాయ క్షేత్ర శాస్త్రవేత్తలు భూమిని పరిశీలించి పరిశోధన చేసి ఏ ప్రాంతానికి అవసరమైన విత్తనాలను ఆ ప్రాంతానికి తగ్గట్టుగా విత్తనాలు సరఫరా చేస్తుంది. అయితే రానురాను ప్రభుత్వం ఈ వ్యవసాయ క్షేత్రాన్ని పట్టించుకోకపోవడంతో పాటు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా విత్తనాభివృద్ధి క్షేత్రం క్షీణించడం మొదలైంది. గత పదేళ్లుగా ఈ విత్తనాభివృద్ధి కేంద్రంలో ఎటువంటి ప్రయోజనాలు చేపట్టడంగాని, విత్తనాలు సరఫరా చేయడం జరగలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విత్తనాభివృద్ధి క్షేత్రం

బీడు భూములుగా ఉన్న పొలాలు

వినియోగంలోకి రాని పైపులు

దొందూ దొందే...

ఈ ప్రాంతాన్ని కొబ్బరి, మామిడి, జీడి, వంటి పంటలను అభివృద్ధి పరిచేందుకు గత వైసిపి ప్రభుత్వంలో డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విశ్వ విద్యాలయానికి సుమారు 70 ఎకరాలను కేటాయించారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే సంకల్పంతో ముందుకు వచ్చారు. అయితే వీరికి కేటాయించిన 70 ఎకరాలు కూడా నిరుపయోగంగా ఉన్నాయి. అక్కడ కొన్ని కొబ్బరి మొక్కలను నాటినప్పటికీ ఆలనా పాలనా లేకపోవడంతో ఎండిపోయిన స్థితిలోనే కనిపిస్తున్నాయి. రైతులకు అవగాహన పర్చి పంటలను అభివృద్ధి పరుస్తామన్న ఉద్దేశంతో విశ్వ విద్యాలయంగా మార్చినప్పటికీ వారికి కేటాయించిన భూములు కూడా బీడు భూములుగా దర్శనం ఇస్తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి ఇక్కడ అభివృద్ధి క్షేత్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా ఉద్యానవన శాఖ విశ్వవిద్యాలయంగా మారినప్పటికీ ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా ఉద్యానవనాన్ని అభివృద్ధి పరిచిన దాఖలాలు లేవని రైతులు వాపోతున్నారు.

దీనిపై కూడా దృష్టి సారించాలని రైతుల కోరుతున్నారు.

పస లేని ప్రకృతి వ్యవసాయం

ఇదే విత్తన అభివృద్ధి క్షేత్రంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ఓ కార్యాలయంతో పాటు స్టోర్‌రూంను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిల్లాలో ఉన్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి తద్వారా సేంద్రియ ఎరువులు వినియోగించి నాణ్యమైన పంటలు పండించేందుకు శిక్షణ ఇవ్వాల్సిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించక పోవడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రకృతి వ్యవసా యంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

విత్తనాలు లేవు

ఈ ప్రాంతంలో విత్తనాభివృద్ధి క్షేత్రం ఉన్నప్పటికీ విత్తనాలు తయారు చేస్తున్న దాఖలాలు లేవు. గత పదేళ్లుగా విత్తనాలు అందించడం లేదు. అధికారులు స్పందించి ఈ క్షేత్రం ద్వారా రైతులకు విత్తనాలు అందజేసేందుకు కృషి చేయాలి.

- గంగు అప్పారావు, రైతు

తోటల పెంపకానికి సహకరించాలి

విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసినా ఎక్కడ ఉద్యాన పంటలు అభివృద్ధి చేసిన పరిస్థితులు లేవు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో ఈ ప్రాంతంలో ఉద్యాన పంటలు అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలి.

- సేపేన గోవిందరావు, రైతు

కన్‌స్ట్రక్షన్ రంగంలో సివిల్ ఇంజినీర్ల పాత్ర కీలకం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఇంజినీర్స్ డే సందర్భంగా హరిక కన్‌స్ట్రక్షన్ అండ్ కన్సల్టెంట్స్ అధినేత, శ్రీకాకుళం జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ఆఫ్ ఏపి చైర్మన్ కె.ఎస్.ఎస్.వి. ప్రసాద్ (హరిక ప్రసాద్) ప్రజాశక్తితో మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నేటి ఇంజినీర్లకు, బావి భారత ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. తమ కంపెనీ హరిక కన్‌స్ట్రక్షన్స్ అండ్ కన్సల్టెంట్స్ వాస్తును అనుసరించి నాణ్యతతో కూడిన కట్టడాలే మా ప్రత్యేకతన్నారు. నిర్మాణాల్లో రాజీ పడకుండా నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ విజయ రహస్యమన్నారు. అభిరుచి, అధునాతన పద్ధతుల్లో నిర్మాణాలు చేపట్టడంలో తమ సంస్థకు మంచి పేరుందన్నారు. ఈ సివిల్ రంగంలో రాణించాలంటే చేసే పనిలో నిజాయితీ ఉండాలన్నారు. వినియోగదారుడు తనకు నిర్మాణం అప్పగిస్తే తన ఇల్లులానే భావించి కడతామన్నారు. వందేళ్ల పాటు చెక్కుచెదరని నిర్మాణం ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. నాణ్యమైన మెటీరియల్, క్వాలిటీ అందించడం వలనే నిర్మాణ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోగలిగానన్నారు. మీకు స్థలం ఉంటే మేము ప్లాన్ అప్రూవ్ చేయించి, బ్యాంకు లోన్ ఇప్పించి వాస్తు అనుసరించి ఇల్లు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని, నమ్మకం, నాణ్యత మా నినాదమన్నారు. సమాజం, దేశం, రాష్ట్రం, ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సివిల్ ఇంజినీర్ పాత్ర ముఖ్యమైనదని, సివిల్ ఇంజినీర్ లేకపోతే ఎటువంటి అభివృద్ధి ఉండదన్నారు. యువత సివిల్ ఇంజనీర్ రంగంలో వైపు రావాలి. దేశ అభివృద్ధికి పాటుపడాలి. రైతు పంట పండించాలంటే సాగునీరు అవసరం, సాగునీరు కావాలంటే ప్రాజెక్టులు నిర్మించాల్సి ఉంటుంది. వాటికి సివిల్ ఇంజనీర్ల అవసరం ఎంత అయినా ఉంది. అపార్ట్‌మెంట్స్ నిర్మించాలన్నా, రోడ్లు వేయాలన్నా, డ్రైనేజీ కట్టాలన్నా సివిల్ ఇంజినీర్ వలన జరుగుతున్నాయి. సివిల్ ఇంజినీర్ దేశానికి వెన్నుముక లాంటివాడని, రైతు తర్వాత సివిల్ ఇంజినీరుకు అంత ప్రాముఖ్యత ఉందని, యువత కూడా సివిల్ ఇంజనీరింగ్ వైపు మొగ్గు చూపాలన్నారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకాన్ని తీసుకువచ్చి అన్ ఆథరైజ్డ్ లే అవుట్లను, స్థలాలను రెగ్యులర్ చేసి ఇల్లు కట్టుకునే విధంగా వీలు కల్పించింది. జిల్లాలో చిన్నచిన్న రోడ్లు ఉన్నవారు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇల్లు కట్టు కోవడానికి సర్క్యులేషన్ పేట్రన్ ఇంప్లిమెంట్ చేశారు. ఇంటి చుట్టూ ఉన్న ఖాళీ స్థలాలను (సెట్ బాక్స్) చాలావరకు ప్రజలకు ఆమోదయోగ్యంగా అమలు పరిచారు. 50 స్క్వేర్ మీటర్ల సైట్ ఏరియా ఉన్న స్థలాలను ఒక్క రూపాయి ఫీజుతో గవర్నమెంట్, ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చారు. ఈ పథకం చాలా మంది పేద ప్రజలకు ఉపయోగపడుతుంది. ఇంతకు ముందు 18 మీటర్లు దాటితే హై రైస్ బిల్డింగ్ అనేవారు, ఇప్పుడు దానిని 24 మీటర్లకు చేశారు. ఇది చాలా మందికి ఉపయోగపడుతుందని అదేవిధంగా పట్టణానికి 2041 కొత్త మాస్టర్ ప్లాన్ అప్రూవ్ చేశారు. ఈ మాస్టర్ ప్లాన్‌లో పాత మాస్టర్ ప్లాన్‌లో ఉన్న లోటుపాట్లును సరిదిద్ది మరొక 20 ఏళ్ల పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందో దానికి అనుగుణంగా అందరి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ ఆమోదించారు. నాలా చట్టాన్ని రద్దు చేశారు.

- కె.ఎస్.ఎస్.వి ప్రసాద్, ఎమ్‌డి, హరిక కన్‌స్ట్రక్షన్స్ అండ్ కన్సల్టెంట్స్

ఇంజినీరింగ్ ప్రతిభను దేశ సేవలో వినియోగించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

మోక్షగుండం విశ్వేశ్వరయ్యంటే ఒక ఇంజినీర్ మాత్రమే కాదు. ప్రతిభ, క్రమశిక్షణ, సమయపాలన, దేశభక్తి, నైతిక విలువలకు నిలువెత్తు రూపం. విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలనకు ప్రతీక. జీవితాంతం సాదాసీదా జీవన విధానం అనుసరించారు. 101 ఏళ్ల జీవించి, 1962 ఏప్రిల్ 12న భౌతికంగా లోకాంతం చెందినా, దేశ ప్రజలందరిలో చెరగని ముద్ర వేసి చిరస్మరణీయులుగా నిలిచిపోయారు. క్రమశిక్షణ, సమయపాలన, దేశ భక్తి, నిరాడంబరత, నీతి, నిజాయితీ, క్రమబద్ధత ఆయన జీవన శైలి. ఇది మనందరికీ మార్గదర్శకం. ఇంజినీరింగ్ ప్రతిభను దేశసేవలో వినియోగించాలన్నది ఆయన ఆచరించి చూపించారు. **నిజాయితీ:** పదవిలో ఉన్నప్పుడు వ్యక్తిగత లాభం కన్నా ప్రజల ప్రయోజనాలను ముందు పెట్టారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం మనందరికీ స్ఫూర్తి. చిన్న గ్రామంలో పుట్టిన ఆయన, కృషి, పట్టుదల, సృజనాత్మకతతో ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. ఆయన చూపిన మార్గం మనకు కేవలం ఇంజినీరింగ్‌లోనే కాదు, ప్రతీ రంగంలోనూ ఆదర్శం. అందువల్ల, ఇంజినీర్ల దినోత్సవం సందర్భంగా ఆయనను స్మరించుకోవడం అంటే కేవలం గౌరవం కాదు, ఆయన విలువలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టుకోవడం మన విధి. శ్రీకాకుళం పట్టణానికి ఇప్పుడు కొత్త మాస్టర్ ప్లాన్ వచ్చింది, అలాగే సర్క్యులేషన్ పేటర్న్ కూడా అమలు చేస్తున్నారు, ప్రస్తుత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కూడా నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియో గించుకొని పట్టణాభివృద్ధికి తోడ్పడాల ని ఆకాంక్షిస్తున్నా.

- Er ముని శ్రీనివాసరావు, స్టేట్ చైర్మన్, clesa, ap

బస్సుల కోసం మహిళల పడిగాపులు

బస్టాండ్ వద్ద బస్సుల కోసం చూస్తున్న మహిళా ప్రయాణికులు

ప్రజాశక్తి- రణస్థలం

మహిళలకు ఉచిత బస్సు అని కూటమి నాయకులు ఊదరగొడుతున్నారు. తీరా బస్టాండ్‌కు వెళితే ఫ్రీ బస్సు దేవుడెరుగు.. అసలు బస్సులే కరువయ్యాయి. ఏ ప్రాంతానికి వెళ్లాలన్నా రోడ్డుపై గంటల కొద్దీ పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. విశాఖపట్నం వెళ్లే ప్రయాణికుల అవస్థలు చెప్పనవసరం లేదు. జిల్లాకు చెందిన చాలా మంది విద్యార్థులు విశాఖపట్నం ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలో చదువుతున్నారు. అయితే ప్రతి ఆదివారం పిల్లలను చూడడానికి భార్య, భర్తలు ద్విచక్ర వాహనం మీద వెళ్లి పిల్లలను చూసుకుని వచ్చేవారు. ఫ్రీబస్సులు పుణ్యమా అని భర్తలు మరి వెళ్లడం లేదు. మహిళలే పిల్లలను చూడడానికి విశాఖపట్నం బయలుదేరడంతో బస్సులు మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. అలాగే ఆదివారం ఫంక్షన్లు కూడా ఎక్కువగా ఉంటాయి కాబట్టి ఫంక్షన్లకు మహిళలే ఎక్కువగా వెళ్తుండడంతో ఆదివారం వచ్చిందంటే బస్సుల కోసం మహిళలకు తిప్పలు తప్పడం లేదు. ముఖ్యంగా అనుకున్నంత స్థాయిలో బస్సులు లేకపోవడంతో మహిళా ప్రయాణికులు రోడ్డుపై పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఫ్రీ బస్సులు శ్రీకాకుళంలోనే పూర్తిగా నిండిపోవడంతో బస్సులు ఖాళీ లేకపోవడంతో ఎచ్చెర్ల, చిలకపాలెం, సుభద్రాపురం, తాళ్లవలస, రణస్థలం, కోష్ట, పైడిభీమవరం తదితర ప్రాంతాల్లో బస్సులు ఆపకుండా వెళ్లిపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో చివరకు టాటా మేజిక్ వాహనాల్లో వెళ్లకతప్పడం లేదు.

నిబద్ధతతో పనిచేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

ప్రతి కార్యకర్త ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలని పార్టీ కోసం నిబద్ధతతో పని చేయాలని ఎమ్మెల్యే జి శంకర్ అన్నారు విశాఖ ఏ కాలనీ కార్యాలయంలో ఆదివారం 9, 10, 11 వార్డ్ లలో కార్యకర్తలతో లీడర్ విత్ కేడర్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి- రణస్థలం

విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి, శ్రీకాకుళం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో స్థానిక శ్రీ ఇడదాసుల విద్యా ఆరోగ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రణస్థలం సూర్యా ఆస్పత్రి వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఇడదాసుల తిరుపతిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848004156 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

విద్యార్థిని ఎంపిక

ద్రాక్ష

ప్రజాశక్తి- పొందూరు

జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని లోలుగు కెజిబివి పాఠశాలకు చెందిన ఎం.ద్రాక్ష ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎస్.లలిత కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు రూపవతి తెలిపారు. అండర్-18 విభాగంలో ద్రాక్ష షార్ట్‌పుట్‌లో ప్రథమ స్థానం, డిస్కస్‌త్రోలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికైంది. ఈనెల 27 నుంచి 29 వరకు ఏలూరు జిల్లా అల్లూరి సీతారామరాజు స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

రామారావుకు సన్మానం

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

హిందీ మంచ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం శ్రీకాకుళంలోని బికెఎస్ జూనియర్ కళాశాలలో జాతీయ హిందీ దినోత్సవం నిర్వహించారు. విశ్రాంత జిల్లా అధికారి సురంగి మోహనరావు, హిందీ మంచ్ వ్యవస్థాపకులు కోనే శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ పుక్కళ్ల లక్ష్మణ్, పండిత పరిషత్ నాయకురాలు కనిమెట్ట పద్మావతి తదితరులు హిందీ భాషాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. కార్యక్రమంలో హిందీ ప్రచారానికి గత 20 ఏళ్లుగా కృషి చేస్తున్న హిందీ పండిట్ రొంపివలస రామారావును సత్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ జిల్లాలో హిందీ భాషా ప్రచారానికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. రామారావును సంస్థ జిల్లా అధ్యక్షులు కనుగుల సత్యం తదితరులు అభినందించారు.

ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు

ఇంజినీరింగ్ పితామహులు
శ్రీ॥శ్రీ॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి
జయంతి సందర్భంగా అధికారులకు,
నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
భావిభారత ఇంజనీర్స్‌కు శుభాకాంక్షలు
పి. శ్రీనివాసరావు
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఎస్.ఐ సబ్ డివిజన్, చీపురుపల్లి.

ఇంజినీరింగ్ పితామహుడు
సర్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ఇంజినీర్స్ డే
శుభాకాంక్షలు

Chaduvula Harish
Asst. Environmental Engineer, APPCB RO, Srikakulam.

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

ఇంజినీరింగ్ అధికారులకు,
అసిస్టెంట్ లకు,
వార్డ్ అమెనిటీస్ సెక్రటరీలకు,
మరియు ఇంజినీరింగ్
రంగంలో ఉన్నప్రతీ ఒక్కరికు
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

డి. కనకరాజు
Dy. E.E
హెచ్. కిరణ్ కుమార్
A.E
మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం
పలాస - కాశీబుగ్గ మున్సిపాలిటీ.

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

దేశాభివృద్ధికి తోడ్పడే ప్రాజెక్టులే మానవాళికి వరాలిచ్చే ఆధునిక దేవాలయాలని
వాటిని అభివృద్ధి చేయుటలో కొత్త ఆవిష్కరణలు సృష్టించుటలో ఇంజనీరింగ్ ప్రధాత
శ్రీ॥శ్రీ॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి
స్పూర్తితో ముందుకు సాగుతున్న ఇంజనీరింగ్ మిత్రులందరికీ శుభాకాంక్షలు
శ్రీ. ఆర్. గణపతిరావు
Executive Engineer (FAC), AP. Samagra Shiksha, Srikakulam
శ్రీమతి. బి. ఉమామహేశ్వరి
Dy. Executive Engineer
శ్రీ. పి. రామానందం
Dy. Executive Engineer (I/C)
శ్రీ. కె. సురేష్
Dy. Executive Engineer (I/C)
శ్రీ. ఎన్. పట్టాభి రామారావు
Dy. Executive Engineer (I/C)
ఏ.పి. సమగ్ర శిక్ష ఇంజనీర్స్ మరియు సిబ్బంది

నవ భారత నిర్మాత మోక్షగుండం

భారతీయ ఇంజినీర్లందరికీ సెప్టెంబర్ 15 ఓ పండగ రోజు. ప్రఖ్యాత ఇంజినీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ఈ రోజే. ఈ భారతమాత ముద్దుబిడ్డ స్మారకార్థం ప్రతి ఏడాది ఆయన జయంతిని ఇంజినీర్స్ డేగా నిర్వహించుకుంటున్నాం. జాతికి ఆయన చేసిన చిరస్మరణీయ సేవలను మననం చేసుకోవడం ఈ తరం ఇంజినీర్లకు, ఇంజినీరింగ్ వృత్తిలో ప్రవేశిస్తున్న లక్షలాది యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. మౌలిక వసతుల కల్పనకు ఇంజినీరింగ్ రంగం ఎంత ప్రధానమైనదో జీవితాంతం కార్యశీలురుగా నిరూపించిన మహామనిషి ఆయన. నైతిక విలువల ఆధారంగా పనిచేసి ఇంజినీరింగ్ రంగానికి విశిష్ట గుర్తింపు, గౌరవం సంపాదించి పెట్టారు.

నేడు ఇంజినీర్స్ డే

ప్రజాశక్తి- శ్రీకాకుళం

విశ్వేశ్వరయ్య పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా గిద్దలూరు సమీపంలోని మోక్షగుండం అనే గ్రామంలో ఉండేవారు. 17వ శతాబ్దంలో విశ్వేశ్వరయ్య తాతగారు కుటుంబంతో సహా నాటి మైసూరు సంస్థానంలోని కోలారు జిల్లా చిక్‌బళ్లాపూరు పట్టణంలో స్థిరపడ్డారు. ఆ కుటుంబీకులు ఆ ప్రాంత పరిపాలకుల వద్ద అనేక పదవులు నిర్వహించి ప్రసిద్ధికెక్కారు. వారిలో లక్ష్మీపతిభట్టు అనే ఆయన మంత్రిగా పని చేశారు. ఆయన సేవలకు ప్రతిఫలంగా నాలుగైదు గ్రామాలు ప్రతిఫలంగా లభించాయి. వీటిల్లో ఒకటి ముద్దుపల్లి. ఇదే తరువాత 'ముద్దేనహళ్లి' అయింది. ఈ గ్రామంలో 1861 సెప్టెంబరు 15న శ్రీనివాసశాస్త్రి, వెంకటలక్ష్మమ్మ దంపతులకు విశ్వేశ్వరయ్య జన్మించారు.

విద్యాభ్యాసం

విశ్వేశ్వరయ్య 15 ఏళ్ల వయసులో ఆయన తండ్రి మృతి చెందారు. ఆ సమయంలో చిక్‌బళ్లాపూర్‌లో ఎనిమిదో తరగతి ఉత్తీర్ణుడైన విశ్వేశ్వరయ్య పైచదువులు సాగించడానికి ఇబ్బంది ఏర్పడింది. బెంగుళూరులో ఉన్న ఆయన మేనమామ రామయ్య తన వద్దకు రప్పించుకుని 1875లో వెస్లియస్ మిషన్ హైస్కూలులో చేర్పించాడు. మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు విశ్వేశ్వరయ్య. సెంట్రల్ కాలేజిలో 1881లో బిఎ పట్టా పొందారు. ఆ రోజుల్లో ఇంజనీరింగ్‌లో ఉన్నత శిక్షణకు బెంగుళూరులో వీలుండేది కాదు. మైసూరు సంస్థానం దివాన్‌గా ఉన్న రంగాచార్యులు విశ్వేశ్వరయ్యకు విద్యార్థి వేతనం మంజూరు చేశారు. పూనా ఇంజినీరింగ్ కళాశాల నుంచి 1883 నవంబర్‌లో ఆయన ఎల్‌సిఇ, ఇసిఎల్ పరీక్షల్లో బొంబాయి రాష్ట్రం మొత్తమ్మీదే ప్రథముడిగా ఉత్తీర్ణులయ్యారు. అత్యుత్తమ విద్యార్థిగా నిలిచిన ఆయన 'బర్కలే' బంగారు పతకం అందుకున్నారు.

ఇంజినీరుగా ప్రస్థానం

ఇంజినీరింగ్ పరీక్షల్లో బొంబాయి రాష్ట్రంలోనే ప్రథముడిగా నిలవడం ఆయన జీవితాన్ని గొప్ప మలుపు తిప్పింది. రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి బొంబాయి ప్రభుత్వంలో ఉద్యోగం ఇవ్వడం ఆనాటి ఆనవాయితీ. దీని ప్రకారం 1884 మార్చిలో విశ్వేశ్వరయ్య బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్‌వర్క్స్ విభాగంలో అసిస్టెంట్ ఇంజినీరుగా నియమితులయ్యారు. పంజ్రా నదీ జలాలను దతారి గ్రామానికి 'సైఫన్' పద్ధతి ద్వారా సరఫరా చేసే బాధ్యతను బొంబాయి ప్రభుత్వం విశ్వేశ్వరయ్యకు అప్పగించింది. ఆ ప్రాంతం కొండలమయం. పైగా, విపరీతమైన వర్షాలు కురుస్తున్నాయి. అయినప్పటికీ, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆ పనిని విజయవంతంగా ఆయన పూర్తి చేశారు. ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందారు. ఆ సమయంలోనే మలేరియా వ్యాధి బారిన పడటంతో తనను బదిలీ చేయాల్సిందిగా కోరారు. దీంతో, ఆయనను పూనాలో రహదార్లు, భవనాల విభాగానికి బదిలీ చేశారు.

సింధు నదీ జలాలను సుక్కూరు పట్టణానికి సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బ్రిటిష్ ఇంజినీరును నియమించినా, ఆయన ముందుకు రాలేదు. దీంతో, ప్రభుత్వం ఈ పనిని విశ్వేశ్వరయ్యకు అప్పగించింది. సింధునదిలో ఒండ్రు ఎక్కువ. దీంతో, మంచినీటి సరఫరా కష్టసాధ్యమైంది. దీన్ని అధిగమించేందుకు గానూ విశ్వేశ్వరయ్య నదీతీరంలో పెద్ద బావులు తవ్వించారు. నదీ జలాలు ఇసుక పొరల్లోంచి బావుల్లోకి చేరే ఏర్పాటు చేశారు. దీంతో నీరు శుభ్రపడింది. ఈ నీటిని పంపుల ద్వారా లిఫ్టు చేసి పైన ఉన్న జలాశయంలో నింపేవారు. అక్కడి నుంచి గొట్టాల ద్వారా సుక్కూరు పట్టణానికి నీటి సరఫరా జరిగింది.

విదేశాల్లో సైతం సేవలు

1904లో విశ్వేశ్వరయ్య బొంబాయి రాష్ట్ర శానిటరీ ఇంజినీరుగా నియమితులయ్యారు. ఆ కాలంలో మన దేశం నుంచి ఇంగ్లాండ్‌కు సూయిజ్ కాలువ ద్వారా నౌకలు వెళ్లేవి. ఈ కాలువ ప్రవేశ ద్వారం వద్ద ఏడెన్ రేవు పట్టణం ఉండేది. ఈ పట్టణం పాలనా బాధ్యతలు బొంబాయి రాష్ట్రంపై ఉండేవి. ఏడెన్ పట్టణంలో నీటి సమస్య తీవ్రంగా ఉండేది. ఆ రోజుల్లో సముద్ర జలాలను ఆవిరిగా మార్చి, వాటిని గొట్టాల ద్వారా పట్టణానికి చేరవేసి తరువాత దాన్ని నీరుగా మార్చుకునేవారు. దీనివల్ల ఎంతో వ్యయం అయ్యేది. ఈ సమస్యను పరిష్కరించే పనిని బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం విశ్వేశ్వరయ్యకు అప్పగించింది. పట్టణానికి 18 మైళ్ల దూరంలోని లహేజ్ వద్ద బావులు తవ్వి, చుట్టుపక్కల కొండల నుంచి వచ్చే వర్షపు నీటిని అందులో నిల్వ చేసి, అక్కడ్నుంచి ఆ నీటిని ఏడెన్ పట్టణానికి తరలించేలా విశ్వేశ్వరయ్య పథకం రూపొందించడంతో నీటి సమస్య తీరింది. ఏడెన్ పట్టణంలో ప్రజారోగ్యం కోసం భూగర్భ మురుగు కాలువలు నిర్మించి అక్కడి ప్రజల మన్ననలు అందుకున్నారు విశ్వేశ్వరయ్య. ఆయన కృషిని ప్రశంసిస్తూ ప్రభుత్వం 'కెయిజర్-ఇ-హింద్' స్వర్ణ పతకంతో సత్కరించింది.

ఉద్యోగానికి రాజీనామా

భారతీయులను బ్రిటిష్ అధికారులు చిన్నచూపు చూడటాన్ని విశ్వేశ్వరయ్య సహించలేక పోయేవారు. అన్నివిధాలా తాను చీఫ్ ఇంజినీర్ పదవికి అర్హుడినైనా, ఆ పోస్టును బ్రిటిష్ వారికే కేటాయించడాన్ని నిరసిస్తూ తన ఉద్యోగానికి 1908లో రాజీనామా చేశారు. ఆయన రాజీనామా లేఖను చూసిన గవర్నర్ సిడెన్‌హాం ఆశ్చర్యపోయారు. విశ్వేశ్వరయ్యకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అప్పటికి ఆయన ఉద్యోగంలో చేరి 23 ఏళ్లు అయింది. మరో రెండేళ్లు పనిచేస్తే పింఛను లభించేది. అయినా భారతీయుల ప్రతిభను గుర్తించనప్పుడు పదవి ఎందుకని ప్రశ్నిస్తూ తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. గవర్నర్ ఆయనకు పూర్తి పింఛను మంజూరు చేస్తూ, రాజీనామానూ అంగీకరించారు.

దేశవ్యాప్తంగా సేవలు

1937లో ఒడిశాలోని మహానది వరదల వల్ల అపారమైన నష్టం వాటిల్లింది. వరదల నిరోధానికి తగు సూచనలివ్వాల్సిందిగా విశ్వేశ్వరయ్యను గాంధీజీ కోరారు. అప్పటికి విశ్వేశ్వరయ్య వయసు 76 ఏళ్లు. వయసు మీద పడుతున్నా మహానదీ పరీవాహక ప్రాంతాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, సముచిత పథకాన్ని సూచించారు. ఒడిశా ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేసింది. ఒడిశా ప్రభుత్వం తనకు పంపిన గౌరవ ధనాన్ని ఆయన తిప్పి పంపుతూ, గాంధీజీ ఆదేశం మేరకే తాను సేవలు అందించానని పేర్కొన్నారు. 1939లో బెంగుళూరులో విమాన కర్మాగార పథకం రూపకల్పనలోనూ ఆయన తన సేవలందించారు. విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ నిర్మాణంలో ఎదురైన అవరోధాన్ని అధిగమించేందుకు ఆయన చక్కని సూచన చేశారు. గంగా నదిపై వంతెన నిర్మించాలని రైల్వే బోర్డు నిర్ణయించగా, ఈ వంతెనను ఎక్కడ నిర్మించాలనే విషయమై భిన్నాభిప్రాయాలు తలెత్తాయి. దీన్ని పరిశీలించి సరైన సూచన ఇవ్వాల్సిందిగా విశ్వేశ్వరయ్యను నాటి ప్రధాని నెహ్రూ కోరారు. అప్పటికి 90 ఏళ్లు దాటినా, విశ్వేశ్వరయ్య తన సమ్మతి తెలిపారు. అనంతరం బి.సి బైజాల్, బి.బి.వర్మ, వి.పి.భండారీ, పి.బి అద్వానీలను తనకు సహాయకులుగా నియమించాల్సిందిగా కోరారు. ఈ సమితి కార్యదర్శిగా బైజాల్‌ను నియమించారు. ఈ సమితి కార్యక్రమాలకు, పర్యవేక్షణకు ఒక రైలుబండిని, నదిపై ఎత్తు నుంచి పరిశీలించడానికి ఒక విమానం ఏర్పాటు చేశారు. ఈ సమితి పాట్నా, కలకత్తా, ఖాట్మండ్ తదితర ప్రాంతాలకు వెళ్లి అనేకమంది అభిప్రాయాలు సేకరించింది. మొఖామే వద్ద వంతెన నిర్మించాల్సిందిగా సూచించారు. ఈ వంతెన నిర్మాణం 1953లో ప్రారంభమై, ఆరేళ్లలో పూర్తయింది.



నిర్మాణ ప్లాన్‌లు సులభతరం చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

నిర్మాణ ప్లాన్‌లు ప్రభుత్వం సులభతరం చేయాల్సిన అవసరం ఉంది. 58వ ఇంజినీర్స్ డే సందర్భంగా ఎఆర్ కన్‌స్ట్రక్షన్స్ నక్క అప్పాలరాజు ఇంజినీరింగ్ డే శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజాశక్తితో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఇంజినీర్‌లు ప్లాన్‌లు సులభ తరం చేస్తే మంచి నిర్మాణాలకు డిజైన్‌లు రూపొందించటం సాధ్యమవుతుంది. నిర్మాణ రంగంలో పనులు నిరంతరం ఉంటేనే ప్రగతి సాధ్యంగా చెప్పారు. నిర్మాణాలు ఎక్కువగా జరిగితే ప్రాంతీయ ప్రగతి సాధ్యమవుతుందని, దీంతో పాటు కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. భూముల విలువ పెరగటం, అమ్మకం, కొనుగోళ్లు జరగటం వలన ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. స్టాంప్ డ్యూటీలు పెంచటం వల్ల సైతం నిర్మాణ రంగంపై ప్రభావం చూపుతుందన్నారు. కొత్తగా ఇంజినీరింగ్ పూర్తి చేస్తున్న వారు నైపుణ్యాలకు ప్రాధాన్యత నివ్వాలని చెప్పారు. నైపుణ్యాలు, అనుభంతో వృత్తిలో రాణించటం జరగుతుందన్నారు. నిర్మాణ, పారిశ్రామిక రంగాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని చెప్పారు.

- నక్క అప్పలరాజు, ఇంజినీర్, ఎ.ఆర్ కన్‌స్ట్రక్షన్స్

సచివాలయ భవనాలకు మోక్షమెప్పుడో?

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రెంటికోట భవనం

ప్రజాశక్తి- పలాస

దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అటువంటి గ్రామాల్లో సచివాలయ భవనాలు నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వం పూనుకొంది. ఒక్కో భవనంలోకి రూ.25 లక్షలు, రెండు అంతస్తుల భవనాలకు రూ.40 లక్షలు నిధులను మంజూరు చేసింది. కొన్ని పంచాయతీల్లో సచివాలయ భవనాలు అసంపూర్తిగా దర్శనమివ్వగా, మరికొన్ని పంచాయతీల్లో పునాదులతో పనులు నిలిచి పోయాయి. ఏళ్ల గడిచినా భవనాలు పూర్తి చేయడంలో అధికారులు విఫలమయ్యారు. సచివాలయ భవనాలకు మోక్షం ఎప్పుడూ కలుగుతుందోనని ఎదురు చూడాల్సిన పరిస్థితి.

మండలంలోని 19 పంచాయతీలు ఉండగా, గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకురావడంతో 16 సచివాలయాలను ఏర్పాటు చేసింది. అందుకు అనుగుణంగా సచివాయ అధికారులను నియమించింది. ఇప్పటి వరకు ఆనందంగా ఉన్నా గతంలో ఉన్న పంచాయతీ కార్యాలయాలు చిన్నగా ఉన్నాయి. సచివాలయ అధికారులు తమ విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడ్డారు. 16 సచివాలయాలకు ఒక్కో భవనానికి రూ.25 లక్షలు, రెండు అంతస్తుల భవనాలకు రూ.40 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసింది. ఇప్పటి వరకు బ్రాహ్మణతర్ల, బంటుకొత్తూరు, అమలకుడియా, టెక్కలిపట్నం, చినంచల, పెదంచల, కేదారిపురం, మాకన్నపల్లి, తర్లకోట, అల్లుకోల తదితర సచివాలయ భవనాలు ప్రారంభానికి నోచుకున్నాయి.

అసంపూర్తిగా సచివాలయ భవనాలు

మండలంలోని లొద్దభద్ర, బొడ్డపాడు, లొత్తూరు సచివాలయ భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. ఏళ్ల గడుస్తున్నా భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. దీంతో సచివాలయ అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత పంచాయతీ భవనంలో అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. లొద్దభద్ర పంచాయతీ భవనంపైనే సచివాలయం నిర్మాణానికి పనులు చేపట్టి అలాగే విడిచి పెట్టగా, లొత్తూరు సచివాలయ పనులు సగంలో నిలిచిపోయాయి. బొడ్డపాడు సచివాలయం పరిస్థితి అలానే ఉంది. ఏళ్ల గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా తయారైంది. సచివాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు అధికారుల వద్ద మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. ఇదిలా ఉండగా రెంటికోట సచివాలయం భవనం నిర్మాణం పూర్తయినా సచివాలయానికి భవనం అప్పగించలేదు. భవనం పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోలేదు. చాలా ఏళ్లుగా భవనం నిరుపయోగంగా పడి ఉంది. ఇక్కడా పాత పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. పూర్తి చేసిన భవనాన్ని సచివాలయానికి అప్పగించాలని పదేపదే కోరినా ఫలితం లేకపోయిందని సచివాలయం ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్‌కు పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లించకపోవడంతో సచివాలయ భవనాన్ని సచివాలయంకు అప్పగించడం లేదని తెలుస్తోంది. దీనిపై ప్రజా ప్రతినిధులు అధికారులు జోక్యం చేసుకుని సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించి సచివాలయ భవనాన్ని సచివాలయంకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల్లో రెండు సచివాలయాలు

మండలంలో 16 సచివాలయాలు ఉండగా, అందులో లక్ష్మీపురం, గురుదాసుపురం సచివాలయాలు సమస్యలతో పనులు చేపట్టడం లేదు. లక్ష్మీపురం సచివాలయం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామస్తులు ఫిర్యాదుతో కోర్టులో సమస్యగా ఉండిపోయింది. చేసిన పనులకు అధికారులు బిల్లులు చెల్లించలేదని తెలుస్తోంది.

గురుదాసుపురం, మామిడిమెట్టు రెండు పంచాయతీలకు గురుదాసుపురం సచివాలయంగా ఎంపిక చేయడంతో రెండు పంచాయతీల ప్రజల మధ్య గందరగోళం నెలకొంది. మా పంచాయతీలో సచివాలయం నిర్మాణం చేపట్టాలని మా పంచాయతీలో నిర్మాణం చేపట్టాలని రెండు ప్రాంతాల నుంచి ప్రజలు అధికారులపై ఒత్తిడి తెచ్చారు. దీంతో అధికారులు ఏమి చేయాలో తోచక సందిగ్ధంలో ఉండగా, మామిడిమెట్టు ప్రాంతంలో సచివాలయం నిర్మాణానికి పనులు ప్రారంభించి పునాది స్థాయిలో పనులు చేపట్టకుండా విడిచిపెట్టారు. దీంతో లక్ష్మీపురం, గురుదాసుపురం సచివాలయ భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రెండు ప్రాంతాల్లో పాత పంచాయతీ భవనాల్లో సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఏదేమైనప్పటికీ సచివాలయ పవనాలు అసంపూర్తిగా ఉండడంతో అటు సచివాలయం ఉద్యోగులకు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఉద్యోగులు తమ రికార్డులను జాగ్రత్త పరిచేందుకు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు చొరవ చూపి అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాలను పూర్తి చేసి సచివాలయం అప్పగించాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయంపై పలాస పంచాయతీరాజ్ ఎఇ నాగభూషణరావును వివరణ కోరగా, లక్ష్మీపురం సచివాలయం భవనంపై కోర్టులో పెండింగ్ ఉందని, లొద్దభద్రలొత్తూరు, గురుదాసుపురం సచివాలయాలను పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. రెంటికోట సచివాలయానికి ఉన్న సమస్యను పరిష్కరించి సచివాలయానికి అప్పగించేలా చర్యలు చేపడతామన్నారు.

అసంపూర్తిగా ఉన్న లొద్దభద్ర సచివాలయం భవనం

పరామర్శిస్తున్న అప్పలరాజు

మాజీ మంత్రి అప్పలరాజు పరామర్శ

ప్రజాశక్తి- పలాస

మండలంలోని అల్లుకోలకు చెందిన దువ్వాడ కాంతారావు తండ్రి జానకీ రామయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఎంపిపి ప్రతినిధి ఉంగా సాయికృష్ణ, వైసిపి మండల అధ్యక్షులు దువ్వాడ రవికుమార్, మందస ఎంపిపి డొక్కరి దానయ్య, పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ మాధవరావు, తర్లకోట సర్పంచ్ కొర్ల సంతోష్‌కుమార్, బమ్మిడి సంతోష్‌కుమార్, మండల కార్యదర్శి ఖగేశ్వరరావు, అల్లుకోల బూత్ కన్వీనర్ దువ్వాడ లోకేశ్వరరావు ఉన్నారు.

కక్షపూరిత చర్యలు సరికాదు

టెక్కలి : వాస్తవాలను ప్రజలకు అందించే పత్రికలపై, వాటి ఎడిటర్లపై ప్రభుత్వాలు కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని నీటి సంఘం మాజీ అధ్యక్షులు సత్తా వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడంలో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిలదీసే స్వేచ్ఛ పత్రికలకు ఉందన్నారు. అటువంటి పత్రికలపై నిరాధారంగా ఆరోపణలు చేస్తూ... ఎడిటర్లపై అక్రమ కేసులు బనాయించడం సమంజసం కాదన్నారు. వాస్తవాలను ప్రచురించే పత్రికలు తప్పుడు వార్తలు ప్రచురిస్తే సంజాయిషీ ఇవ్వకోవాలే తప్ప కేసులు నమోదు చేసి భయపెట్టాలని చూస్తే ప్రజలు అంగీకరించరని అన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కమలాకర్, గురివినాయుడు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కవిటి : కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం డిఎస్‌సి 2003 ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం వర్తింపజేయాలని జిల్లా డిఎస్‌సి 2003 ఫోరం జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీహరి డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను రామయ్యపుట్టుగలో ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల డిమాండ్ న్యాయసమ్మతమని, తప్పనిసరి గా అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థాయిలో తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్, డిఎస్‌సి 2003 ఫోరం రాష్ట్ర కన్వీనర్ బలగ శ్రీనివాసరావు, జిల్లా కో-కన్వీనర్లు గురుగుబెల్లి భాస్కరరావు, అట్టాడ తిరుమలేశ్వరరావు, సార భాస్కర్ పాల్గొన్నారు.

కవిటి : వినతిపత్రం అందజేస్తున్న దాసరి రాజు

డయాలసిస్ కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి

సోంపేటలోని డయాలసిస్ కేంద్రంలో రోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డయాలసిస్ కేంద్రంలో టెక్నీషియన్లు లేకపోవడం, ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడం, అనుభవం ఉన్న సిబ్బంది కొరత, రోగులపై నిర్లక్ష్య ధోరణి, అటెండర్ల కోసం విశ్రాంతి గది లేకపోవడం వంటి సమస్యలను ఆయన వివరించారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే స్వయంగా డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలని దాసరి రాజు కోరారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ బడే రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దివాకర్, అంగ సురేష్ కుమార్, లోళ్ల ధనుంజయ్, జగదీష్, శ్యామ్, సిసింద్రీ, అజయ్, రుక్మందరావు, రాము, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనం నిర్మించాలి

ఇచ్ఛాపురం : పట్టణంలో 15వ వార్డు దానంపేటలో కొత్త సామాజిక భవనం మంజూరు చేయాలని యువకులు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నందిగాం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేద్దాం

పదవులు స్వీకరించిన వైసిపి నాయకులతో రవికుమార్

ఆమదాలవలస : వైసిపి పటిష్టతకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఇటీవల పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివిధ పదవులను ప్రకటించిన పలువురు నాయకులకు సాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీలో చిన్నాపెద్ద తేడా లేకుండా అందరం సమిష్టిగా కలిసి మెలిసి పార్టీ పటిష్టతకు కృషి చేసి నియోజవర్గంలో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పదవులు పొందిన రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జనరల్ సెక్రటరీ గురుగుబెల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ తమ్మినేని మురళి, రాష్ట్ర వీవర్స్ వింగ్ జనరల్ సెక్రటరీ కాలెపు శ్రీదేవి, నియోజకవర్గ ఆర్టీసీయన్ వింగ్ అధ్యక్షుడు వీరస్వామి, జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రటరీ గండివలస పృథ్వీరాజ్, జిల్లా యూత్ వింగ్ సెక్రటరీ దేవకోట ఈశ్వరరావు, జిల్లా మున్సిపాలిటీల జనరల్ సెక్రటరీ సంపదరావు రామారావు, జిల్లా ఎస్‌సి సెల్ సెక్రటరీ కలగాటి జాన్, జిల్లా ఎస్‌సి సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముద్దాడ ఈశ్వరరావు, జిల్లా ఎస్‌సి సెల్ జనరల్ సెక్రటరీ ఉమాశంకర్‌లను సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అత్తులూరి రవికాంత్, మూడడ్డ రమణ, జల్లు ఆదినారాయణ, మజ్జి నరసింగరావు, నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున హాజరయ్యారు.

కామేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని నీలాపుపుట్టుగకు చెందిన సీనియర్ టిడిపి నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి దక్కత కామేశ్వరరావు ఇటీవల ఎపి నాటక అకాడమీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, సభ్యులు ఆదివారం దుశ్శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు, శ్యాంసుందర్, భీమరాజురెడ్డి, నరేంద్రరెడ్డి, జోగారావు, నీలాద్రి, పురుషోత్తం, హేమసుందర్, గణేష్, హరికృష్ణ, డొంబూరు తిమ్మరాజు, కుమారస్వామి, వెంకటరావు, వాల్మీకి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విప్ అశోక్

సామాజిక భవనం ప్రారంభం

కవిటి: మండలంలోని ఆర్.తొత్తిడిపుట్టుగలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదివారం ప్రారంభించారు. ఎంపీ నిధులు రూ.6.50 లక్షలతో నిర్మించిన ఈ భవనాన్ని సామాజిక అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ దాసరి రాజు, ఎఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎర్ర బాసుదేవ్ ప్రధాన్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, జెడ్ఆర్ యుసిసి మెంబర్ శ్రీనివాస రౌళో, నాయకులు బెందాళం రమేష్, సీపాన వెంకటరమణ, సంతోష్ పట్నాయక్, బాసుదేవ్ రౌళో, బెందాళం తిరుమల కుమార్ పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

కృష్ణవేణమ్మ మృతి తీరని లోటు

పలాస : మండలంలోని కోసంగిపురానికి చెందిన కింతల కృష్ణవేణమ్మ మృతి తీరని లోటని యుటిఎఫ్ నాయకులు వెంకటాచలం, ఎన్.మోహనరావులు అన్నారు. మండలంలోని కోసంగిపురంలో కృష్ణవేణిమ్మ చిత్రపటానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమారుడు కింతల మురళి సిపిఎం ఇతర సంఘాలతో అనేక ఉద్యమాల్లో పాల్గొన్న ఆయనకు అడ్డు చెప్పలేదన్నారు. ప్రజా ఉద్యమకారులంటే ఎంతో ఆప్యాయంగా ఉండేవారని కొనియాడారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టి.భాస్కరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎన్.చంద్రయ్య, బి.ఆనందరావు, బాడ పార్వతీశం, ఎన్.బైరాగి, టి.నారాయణరావు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సురేష్‌రెడ్డి

వైద్య శిబిరానికి స్పందన

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యాన డిఎస్ఆర్ ఆస్పత్రి సౌజన్యంతో మండలంలోని కొలిగాంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు డి.సురేష్‌రెడ్డి, సత్తి నాగరమ్యలు 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రూ.50 వేలు విలువైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు లోపింటి పద్మనాభం, రమణ, దీనబంధు, రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ వెంకటేష్, కార్యదర్శి కాదా రామకోటి, రోటరీ క్లబ్ ప్రతినిధులు పి.దినేష్, పాక తులసీదాస్, మధు, కృష్ణమూర్తిరెడ్డి, డి.గోపాలరావు, వి.సురేష్, నవీన్ పాల్గొన్నారు.

నేడు అప్పలస్వామి జయంతి

టెక్కలి: ప్రపంచ భాషా కోవిందుడు ఆచార్య రోణంకి అప్పలస్వామి జయంతి వేడుకలు సోమవారం టెక్కలిలో నిర్వహించనున్నామని సాహిత్య సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు బొడ్డ అయ్యబాబు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సాయంత్రం నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథులుగా జర్నలిజం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంట లీలావరప్రసాద్, రచయిత అట్టాడ అప్పలనాయుడులు పాల్గొంటారని తెలిపారు.

'రణభేరి జాతా'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- పలాస

ఈ నెల 15 నుంచి ప్రారంభిస్తున్న రణభేరి జాతాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కాశీబుగ్గ జిల్లా కార్యదర్శి కె.రమేష్ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 గంటలకు పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద జాతా ప్రారంభమవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా... ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు ఒక్కటీ పరిష్కారం కాలేదన్నారు. ప్రధానంగా ఆర్థిక విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోగా, మరింత జటిలంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బదిలీలు, ఉద్యోగోన్నతులు పూర్తయి మూడు నెలలె కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లో కొనసాగుతున్నట్టు చూపిస్తుందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు జీతాలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించడంతో విద్యాబోధనకు ఆటంకంగా ఉందన్నారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్.బాబూరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంట కోదండరావు, రాష్ట్ర కౌన్సిలర్ బల్ల చిట్టిబాబు, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్.వెంకటాచలం, మండల అధ్యక్ష, కార్యదర్శులు తమ్మినాన జయరాం, ఎస్.వి.రమణ, కరజాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

చదవడం మాకిష్టం

ప్రజాశక్తి- నందిగాం

స్థానిక శాఖాగ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వతంత్ర సమరయోధుడు, గ్రంథాలయ ఉద్యమకారుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి సత్తారు ఉదయ్‌కిరణ్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరిసర్వోత్తమరావు స్వాతంత్ర సమరయోధునిగా ఉంటూ గ్రంథాలయ ఉద్యమానికి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో కె.గోవిందరావు, బి.బాబూరావు, సింహాచలం, వివేక్, లోకానాథం, ధనుష్ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి శాఖాగ్రంథాలయంల చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా హరిసర్వోత్తమరావు చిత్రపటానికి గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

టెక్కలి : టెక్కలి గ్రంథాలయంలో సర్వోత్తమరావు చిత్రపటానికి గ్రంథాలయాధికారి బి.రూపావతి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సహాయకురాలు అమ్మనమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

నందిగాం : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉదయ్‌కిరణ్

డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలకు ముస్తాబు

మైదానాన్ని తయారు చేయిస్తున్న పీడీ పద్మలోచన

పలాస : మండలంలోని బొడ్డపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యాన సోమవారం పలాస డివిజన్ స్థాయిలో కబడ్డీ, చెస్ (అండర్ 14,17 బాల బాలికలు ఎంపికలు చేపడుతున్నామని బొడ్డపాడు పాఠశాల పీడీ పద్మాలోచన మాష్టర్ తెలిపారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసికోవాలని కోరారు. బొడ్డపాడు గ్రామ పెద్దలు కిక్కర ఢిల్లీరావు, స్కూల్ చైర్మన్ గర్తం తులసీరావు, నౌగాపు గంగాధర్, తామాడ ధర్మారావు, పోతనపల్లి జగదీశ్ వివిధ పాఠశాలల పీడీలు ఎస్.రామారావు, కుసుమహరనాథ్, తెలుకుల గణేష్, జడ్డే నారాయణ, సైని మధు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ వితరణ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని పెద్దమెలియాపుట్టుగకు చెందిన జన్నిగోపాల్ కవిటి చింతామణి ఆలయంలో అర్చకుడిగా జీవనం సాగిస్తూ ఇటీవల మృతి చెందారు. దీంతో నలుగురు మహిళలు, చిన్న పాపతో ఉన్న గోపాల్ కుటుంబం జీవనోపాధి క్లిష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న స్పెషల్ గయ్స్ ఫౌండేషన్ సభ్యులు ముందుకొచ్చి తక్షణ సహాయంగా రూ.11,000 అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్ కుటుంబానికి మరిన్ని సేవా సంస్థలు, గ్రామస్తులు చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీ ఎన్నిక

ఎన్నికైన మండల కమిటీ సభ్యులు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మెళియాపుట్టిలో ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సనపల తిరుపతిరావు, ఉపాధ్యక్షునిగా రాజు మజ్జి, కార్యదర్శిగా సిరిపురం జగదీశ్వరరావు, కోశాధికారిగా బొల్ల సింహాచలం, ఉపకోశాధికారిగా వనజాక్షిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో ఐదుగురిని ఇసి మెంబర్లుగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ అందరూ సంఘం నిర్ణయం మేరకు కట్టుబడి పనిచేస్తామన్నారు. విధి నిర్వహణలో పోరాటాలు చేయాల్సిన సమయాల్లో యూనియన్ పిలుపు మేరకు ప్రతిక్కరూ తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు లొడగల శ్రీనివాసరావు, ఇసి మెంబర్లు ధనుంజయ, మోహనరావు, వరలక్ష్మి, చినబాబు పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్ అందుకుంటున్న షర్మిల

డాక్టర్ షర్మిలకు గోల్డ్ మెడల్

శ్రీకాకుళం: నగరంలో డేర్ నైట్ కూడలి కెవైఎ సూపర్ స్పెషాలటీ క్లినిక్‌లో ఎండోక్రినాలజీగా పనిచేస్తున్న డాక్టర్ కింజరాపు షర్మిల గోల్డ్‌మెడల్ అందుకుంది. హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో 2024లో ఎండీ ఎండోక్రినాలజీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. అందుకు ఆదివారం నిర్వహించిన స్నాతకోత్సవంలో బంగారు మెడల్‌ను వైస్ ఛాన్సలర్ సాధించారు. గతంలో డిఎం ఎండోక్రినాలజీ విభాగంలో చేరి అక్కడా ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. వరుసగా ఎంబిబిఎస్‌లో, ఎండి జనరల్ మెడిసిన్‌లో, ఇప్పుడు డిఎం ఎండోక్రినాలజీలో కూడా గోల్డ్ మెడల్ సాధించారు. ఈమె ప్రస్తుతం నగరంలోని డేర్ నైట్ కూడలి కెవైఎ సూపర్ స్పెషాలటీ క్లినిక్‌లో ఎండోక్రినాలజీ (సుగర్, థైరాయిడ్, హార్మోన్ల నిపుణులు)గా వైద్య సేవలు అందిస్తున్నారు. ఈమె భర్త డాక్టర్ కె.శ్రీనివాస్‌నాయుడు నెఫ్రాలజి (కిడ్నీ వ్యాధి నిపుణులు)గా అదే ఆస్పత్రిలో సేవలు అందిస్తున్నారు. దీంతో ఆమెకు తోటి వైద్యులు అభినందనలు తెలియజేశారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

సంతబొమ్మాళి : జూనియర్ అండర్-20 మహిళల కబడ్డీ ఎంపికలో నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.వసుంధర, పి.హరిణి ఎంపికయ్యారు. వీరు ఈనెల 25 నుంచి 28 వరకు విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.భాను ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.జనార్ధనరావు, శ్యామ్ కాంతారావు, ఎఎంసి చైర్మన్ గిరిబాబు అభినందించారు.

అసత్య ప్రచారం సరికాదు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి మండలం ఆకాశలకవరంలో ఇద్దరి మధ్య వ్యక్తిగతంగా జరిగిన తగాదాను రాజకీయ ప్రయోజనాలకు వాడుకొని అసత్య ప్రచారాలు చేయడం సరికాదని టిడిపి నాయకులు అన్నారు. నౌపడ పోలీస్ స్టేషన్‌లో సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలు, పోస్టులు ప్రచారం చేసిన వారిపై ఆదివారం ఫిర్యాదు చేశారు. వ్యక్తిగత గొడవలను రాజకీయాలకు ఉపయోగించి కావాలని దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే గ్రామానికి వచ్చిన 108 యూరియా బస్తాల్లో ఒక్క బస్తా కూడా పంపిణీ చేయలేదని, అవి ఇంకా సచివాలయంలోనే ఉన్నాయని స్పష్టత ఇచ్చారు. తప్పుడు వార్తలను ప్రచురించిన ఒక పత్రికను పోలీస్‌స్టేషన్ ఎదుట దహనం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అప్పలరెడ్డి, రమేష్, చిన్న, మాకులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

తొలగిస్తున్న చెత్త

పలాస : మండలంలోని బొడ్డపాడు గొల్లవీధిలో చెత్తా చెదారం పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టిడిపి నాయకులు, జైభీం యువజన సంఘం అధ్యక్షుడు కిక్కిర ఢిల్లీరావు తన సొంత ప్రొక్టెయినర్‌తో ప్రవీణ్ ట్రాక్టర్ సహాయంతో ఆదివారం చెత్తా చెదారాలను తొలగిం చారు. దీంతో స్థానికులు వారికి అభినందనలు తెలిపారు.

మహిళా సాధికారితకు కృషి

పాల్గొన్న ఎమ్మెల్యే శిరీష

ప్రజాశక్తి – పలాస

తిరుపతి రాహుల్ కన్వెక్షన్ మందిరంలో ఆదివారం లోక్‌సభ, శాసనసభల మహిళా ప్రజా ప్రతినిధులతో మొదటి జాతీయ సాధికారత సమావేశం నిర్వహించారు. అందులో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. రెండు రోజుల పాటు ఈ సమావేశాన్ని లోక్‌సభ సెక్రటేరియేట్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్నారు. వికసిత్ భారత్‌కు మహిళల నాయకత్వం అనే నినాదంతో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మొత్తం దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ఎంపీలతో సమావేశం కావడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళకు ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. మహిళల సాధికారత, లింగ సమానత్వం, మహిళా ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించామన్నారు. ఇన్ఫోసిస్ ఛైర్మన్ సుధానారాయణమూర్తితో కలుసుకోవడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

సన్మానిస్తున్న ఛైర్మన్ గిరిబాబు

హిందీ భాషకు ప్రత్యేక స్థానం

మున్సిపల్ ఛైర్మన్ గిరిబాబు

ప్రజాశక్తి – పలాస

దేశంలో హిందీ భాషకు ప్రత్యేక స్థానం ఉందని, తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాషతో పాటు హిందీ భాషకు ప్రాముఖ్యత కల్పించాలని పలాస మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబు, జిల్లా హిందీ ఫోరం అధ్యక్షులు ఇమిడి సెట్టి సంతోష్ కుమార్ అన్నారు. కాశీబుగ్గలో ఆదివారం జిల్లా హిందీ ఫోరం ఆధ్వర్యాన ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జాతీయ భాషను అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలన్నారు. అన్ని సబ్జెక్టులు వలే హిందీ 35 మార్కుల కేటాయించాలని, హిందీ ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. అనంతరం గిరిబాబు, ఎంఇఒలు సిహెచ్.శ్రీనివాసరావు, సిహెచ్.సత్యం, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత నీరజ, హిందీ ప్రధానోపాధ్యాయులు, ఉద్యోగ విరమణ పొందిన హిందీ ఉపాధ్యాయులను సన్మానించారు. అంతకుముందు సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ సంజీవరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబూరావు, ఎపిటిఎఫ్ నాయకు బల్ల సుభాష్‌బాబు, లండ బాబురావు, హిందీ ఫోరం కమిటీ సభాధ్యక్షులుగా ఆర్.సోమేశ్వరరావు, వి.విష్ణు ఆచారి, వ్యాఖ్యాతలుగా శ్రీనివాస బాబ్జి, భాగ్యలక్ష్మి, బి.చిన్నారావు, ఎన్.విష్ణుమూర్తి, శ్రీనివాసరావు, కె.సీతారామమూర్తి, సింహాద్రి పండ, బి. అనంతరావు, ఎస్.దాసు, భానుమూర్తి, జగన్, సూర్యారావు, ఇ.జోగారావు, బి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దివానిపాలెంలో పూగురుతీత

పూగురుతీత పనులు ప్రారంభిస్తున్న నాయకులు

కవిటి: మండలంలోని ఇద్దివానిపాలెం తీరంలో ఆదివారం పూగురుతీత పనులు ప్రారంభమయ్యాయి. కూటమి నాయకులు ఆధ్వర్యాన నిర్వహించిన ఈ పనులతో అటు రుషికుడ్డ నుంచి ఇటు బొరివంక వరకు బీల రైతులకు ఊరట కలగనుంది. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని బొరివంక నుంచి మాణిక్యపురం గ్రామం వరకు వరి చేలు నీటిలో ఉన్నాయి. దీంతో రైతుల విన్నపం మేరకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదేశాలతో అధికారులు పూగురుతీత పనులు చేపట్టారు. దీంతో ఆయా ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.